







ఆదివారం,
సెప్టెంబరు 28, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-









# కథ - కాళరాత్రి అమ్మవారు

మహిషాసుర వధ తరువాత శుంభుడు, నిశుంభుడు అనే రాక్షసులు భూమీమ్మీద అత్యాచారాలు మొదలుపెట్టారు. వారి సైన్యంలో చండుడు, ముండుడు, రక్తబీజుడు వంటి రాక్షసులు ఉన్నారు. వారిని సంహరించడానికి దుర్గా దేవి తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించింది. ఆ రూపమే లికాళరాత్రి అమ్మవారులి.

ఆమె కృష్ణవర్ణం, జటాజూటం, విపరీత శక్తి, ఉగ్రత కలిగిన రూపంలో అవతరించింది. కానీ భయంకరంగా కనబడినా, ఆమె హృదయం మాత్రం భక్తుల పట్ల ఎల్లప్పుడూ శాంతమయమే. కాళరాత్రి అమ్మవారు రక్తబీజుడిని సంహరించారు. అతని రక్తం నేలపై పడగానే కొత్త రాక్షసులు పుడుతుండగా, అమ్మవారు తన నాలుకతో ఆ రక్తాన్ని తాగి అతని అంత మొందించారు .

ఇందువల్ల ఆమెను లిఅడ్డంకులను తొలగించే దేవతగా, లిలిమహా శక్తి, రక్షణ స్వరూపిణిలిగా భావిస్తారు.

**ఆరాధన**

**ఏడవ రోజు కాళరాత్రి అమ్మవారిని పూజిస్తే:**

- భయాలు, అడ్డంకులు తొలగుతాయి.
- శత్రు భయం తొలగి ధైర్యం కలుగుతుంది.
- భక్తుని లోపలి చీకటిని తొలగించి జ్ఞానదీపం వెలిగిస్తారు.

**మంత్రం**

**"ఓం దేవీ కాళరాత్ర్యై నమః"**

**(ఈ మంత్రాన్ని 108 సార్లు జపించడం శ్రేయస్కరం.)**



# ఇక విదేశీ పర్యాటకులకు.. గమ్యస్థానం తెలంగాణ

భారత్-పాక్ యుద్ధం జరుగుతున్న తరుణంలోనూ
ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం

పర్యాటకంలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు సాధిస్తాం

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన టూరిజం కాంక్లేవ్‌లో సీఎం రేవంత్

15 వేల కోట్లకుపైగా పెట్టుబడులతో ముందుకొచ్చిన సంస్థలతో ఒప్పందం

# విజయ్ ప్రచారంలో తొక్కిసలాట.. 38మంది మృతి

శనివారం ఉదయం నామక్కల్‌లో ఆయన పర్యటించారు. ఇక్కడి కేఎస్ థియేటర్ వద్ద ఉదయం తొమ్మిది గంటలకు జరగాల్సిన ప్రచార సభ మధ్యాహ్నం రెండున్నర గంటలకు జరిగింది. నామక్కల్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి, జనసమూహం నడుమ రాత్రి ఏడుగంటలకు కరూర్ నగరంలోని వేలు స్వా మి పురం సభాస్థలికి చేరుకున్నారు. దాదాపు ఏడు గంటల పాటు వేచివున్న వేలాది మంది జనం... విజయ్‌ను చూడాలని ఒక్కసారిగా ఎగబడడంతో తొలుత చిన్న స్థాయి తోపులాట చోటు చేసుకుంది. పలువురు అస్వస్థతకు గురయ్యే పరిస్థితి నెలకొనడంతో తన వాహనం నుంచి పదుల సంఖ్యలో వాటర్ బాటిళ్లను విజయ్ వారికి అందజేశారు. త్వరితగతిన ప్రచారం ముగించి అక్కడి నుంచి వెళ్లి పోయారు.



**విజయ్ వెళ్లిన కొదిసేపటికే...**

విజయ్ వెళ్లిన కాసేపట్లోనే తొక్కిసలాట చోటు చేసుకుంది. ఇరుకైన రోడ్లతో కూడిన ప్రాంతం, పరిసరాలు కావడంతో ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితులలో జనం తల్లడిల్లారు. జనం రద్దీ ఒక్క సారిగా పెరగడంతో తోపులాట, తొక్కిస లాటతో అక్కడి వాతావరణం తీవ్ర ఉత్కంఠ భరితంగా మారింది. ఊపిరి ఆడక పోవడంతో సొమ్మ సిల్లే వారి సంఖ్య పెరిగింది. క్షణాలలో పదుల సంఖ్యలో అంబులెన్స్‌లు అక్క డికి చేరుకున్నాయి. అస్వస్థతకు గురైన వారందర్నీ ఆస్ప త్రులకు తరలించారు. పదుల సంఖ్యలో అంబులెన్స్‌లు నిమి షాల వ్యవధిలో బాధితులతో ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకు న్నాయి. ఒక్కో అంబులెన్స్‌లో ఇద్దరు, ముగ్గుర్ని తీసు కొచ్చారు. ఒకే స్ట్రెక్చర్‌లో ఇద్దరి లోనికి తీసుకెళ్లాల్సి వచ్చింది. మరి కొందరిని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మాత్రం 45 మంది చికిత్సలో ఉండగా, ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సలో ఉన్న వారి వివరాలను సేకరిస్తున్నారు.

**మిన్నంటిన రోదనలు**

ప్రచార సభకు వెళ్లిన తమ వాళ్ల ఆచూకీ తెలియకపోవడంతో పలు కుటుంబాలు తీవ్రంగా రోదిస్తూ ఆస్పత్రులకు పరుగులు తీశాయి. ఆస్పత్రి మార్చురీ పరిసరాలు ఆప్తులను కోల్పోయిన వారి రోదనలు మిన్నంటాయి. పరిస్థితి దారుణంగా మారడంతో నామక్కల్, తిరుచ్చి జిల్లాల నుంచి వైద్య బృందాలు హుటా హుటిన కరూర్‌కు చేరుకున్నాయి. కరూర్ జిల్లా కలెక్టర్ తంగవేల్, ఎమ్మెల్యే , మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని బాధితులను తక్షణ చర్యలు అందేలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ పరిస్థితి తక్షణ సమీక్షకు విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్, ఆరోగ్య మంత్రి ఎం సుబ్రమణియన్‌ను కరూర్‌కు పంపించారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఉన్న వారందరికీ ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీ ప్రకటించారు. ఇక, సీఎం స్టాలిన్ రాత్రి తొమ్మిదిన్నర గంటలకు సచివాలయానికి చేరుకుని కరూర్ పరిస్థితిపై సమీక్షించారు. అటు తర్వాత అర్ధరాత్రి ఘటనా స్థలికి బయలుదేరారు.

**అంబులెన్స్‌తో గందరగోళం..**

కాగా సభా సమయంలో విజయ్ పార్టీ వర్గాలు అటుగా వచ్చిన ఒక అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా, డ్రైవర్ పైదాడి చేసినట్టు తెలుస్తోంది. ఈ సమయంలో పోలీసులు లాఠీలకు పనిచెప్పడంతో పరిస్థితి చేజారినట్లు సమాచారం. పోలీసుల ముందస్తు భద్రతా చర్యలలో వైఫల్యాలపై విమర్శలు నెలకొన్నాయి. కాగా, ఈ ప్రమాద ఘటనపై అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి, సినీ నటుడు రజనీకాంత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**విషణ్ణ వదనంతో వెళ్లిపోయిన విజయ్..**

కాగా, ఈ ప్రమాద ఘటనపై తిరుచ్చి విమానాశ్రయంలో విజయ్‌ను మీడియా ప్రశ్నించడంతో, ఆయన మౌనంగా విషణ్ణ వదనంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు.

**పోలీసులు తగినంత భద్రత కల్పించకపోవడం వల్లే..**

తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికల ప్రచార సభలను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో ఆయా సభలకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం ఉంది. పోలీసులు వీటికి తగినంత భద్రత కల్పించాల్సి ఉంది. అప్పుడే తొక్కిసలాటలను నివారించొచ్చు. కానీ పోలీసులు విజయ్ సభకు తగినంత భద్రత కల్పించకపోవడం వల్లే తాజా దుర్ఘటన జరిగిందని అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. విజయ్ అభిమానులు సైతం ఈ విషయంలో స్టాలిన్ ప్రభుత్వాన్ని, పోలీసులను తప్పుపడుతున్నారు. తగినంత మంది పోలీసులను కేటాయించి ఉంటే ఈ దారుణం జరిగి ఉండేది కాదని అంటున్నారు. విజయ్ ప్రచార సభ కోసం కరూర్‌లో సభాస్థలిని పోలీసులే ఎంపిక చేసినట్లు వెలుగులోకి వచ్చింది. విజయ్‌పార్టీ వర్గాలు మరో ప్రదేశాన్ని కోరితే, చివరకు పోలీసులు ఇక్కడ అనుమతి ఇచ్చినట్టు పేర్కొంటున్నారు. ఇరుకైన రోడ్లతో కూడిన ఈ ప్రాంతంలో వేలాది మంది చేరడమే ఘటనకు దారితీసినట్లు విమర్శలు వస్తున్నాయి.

# బీసీ రిజర్వేషన్ల పెంపుపై అంత తొందరెందుకు?: హైకోర్టు

## రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై అంత తొందరెందుకని సర్కార్‌ను హైకోర్టు ప్రశ్నించింది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లు ఆమోదం పొందే వరకు ఆగొచ్చు కదా.. పంచాయతీరాజ్ చట్ట సవరణ చేయకుండా జీఓ జారీ చేస్తే రిజర్వేషన్ల పెంపుపై మీ స్ఫూర్తి దెబ్బతింటుందని కదా అని ప్రశ్నించింది. చట్ట ప్రకారం తాము ఇచ్చే తీర్పుమేరకే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని హైకోర్టు తేల్చి చెప్పింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం తెలిపినా, ఆ బిల్లును ఇంకా గవర్నర్ ఆమోదించలేదని స్పష్టం చేసింది. బిల్లు పెండింగ్‌లో ఉండగా, జీఓ ఎలా జారీ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ దశలో రిజర్వేషన్ల పెంపును ఆమోదించలేం.. అలాగని ఇప్పటికిప్పుడు ఎలాంటి నిలిపివేత ఆదేశాలు జారీ చేయలేమని చెప్పింది. ఇరువైపులా పూర్తి వాదనలు విని.. తుది ఉత్తర్వులు జారీ చేస్తామని పేర్కొంది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణ అక్టోబర్ 8కి వాయిదా వేసింది. ఆలోగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినా పిటిషన్లు ముందే దాఖలు చేసినందును మెరిట్ ఆధారంగా విచారణ చేస్తామని చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓను కొట్టివేయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డితోపాటు మరొకరు హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజే సూచన మేరకు సీనియర్ న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు మయూర్‌రెడ్డి, ప్రభాకర్ వాదనలు వినిపిస్తూ.. 'స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 42 శాతానికి పెంచారు. ఇప్పటికే ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లున్నాయి. తాజా పెంపుతో మొత్తం రిజర్వేషన్లు 67కు చేరాయి. ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధం. ఆర్టికల్ 200 ఉల్లంఘనే. మొత్తం వర్టికల్ రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, కృష్ణమూర్తి, వికాశ్‌కిషన్ గవాయ్.. కేసుల్లో అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 28ఏ ప్రకారం కూడా పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దు. చట్ట సవరణ చేయకుండా జీఓతో రిజర్వేషన్ల పెంపు చెల్లదు. బీసీ రిజర్వేషన్లు 35 శాతానికి పెంచుతూ 2018లో జీఓ ఇచ్చినా.. ఇదే హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది'అని పేర్కొన్నారు. ధర్మాసనం జోక్యం చేసుకుంటూ.. ఇంకా నోటిఫికేషన్ ఇవ్వలేదు కదా అని ప్రశ్నించింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని మయూర్‌రెడ్డి చెప్పారు. రిజర్వేషన్ల పెంపుతో ఎస్సీలకు ఏం ఇబ్బందని.. మీ కోటా అలాగే ఉంటుందని కదా అని ధర్మాసనం అడిగింది. జనరల్ కోటాలో అవకాశం తగ్గుతుందని ప్రభాకర్ బదులిచ్చారు. ప్రధానంగా పిటిషన్లు వేసింది రిజర్వేషన్లతో ఇబ్బంది గురించి కాదని.. రాజ్యాంగ ఉల్లంఘనపైనని వెల్లడించారు.

# భయపెట్టిన మూసీ

## భారీ వర్షాలకు హైదరాబాద్‌లో పోటెత్తిన వరద

హైదరాబాద్ : హైదరాబాద్ నగరాన్ని మూసీ నది వణికించింది. దాదాపు మూడు దశాబ్దాలలో ఎన్నడూ చూడని విధంగా ఉగ్రరూపం దాల్చింది. పరీవాహక ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వరద పోటెత్తటంతో శుక్రవారం సాయంత్రం నుంచి నది గట్టుదాటి ప్రవహించింది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాల గేట్లను ఒకేసారి ఎత్తడంతో శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా వరద వచ్చి నగరంపై పడింది. దీంతో ఎన్నడూలేని విధంగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ (ఎంజీబీఎస్)ను వరద ముంచెత్తిన విషయం తెలిసిందే. శనివారం కాస్త శాంతించినప్పటికీ వరద ఉధృతి కొనసాగింది. ఎంజీబీఎస్ బస్‌స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేశారు. మూసీ పరీవాహక ప్రాంతాలైన బాపూఘాట్ నుంచి మూసారాంబాగ్ బ్రిడ్జి వరకు అనేక లోతట్టు ప్రాంతాలు, రోడ్లు, కాలనీలు నీటమునిగాయి. మూసానగర్, శంకర్‌నగర్, మలక్‌పేట తదితర చోట్ల ఇళ్లలోకి వరద నీరు చేరటంతో దాదాపు 3,500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి, ఎంజీబీఎస్ బస్‌స్టేషన్, మలక్‌పేటలోని పునరావాస కేంద్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్‌యాదవ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసి సందర్శించారు. వరద నీరు చేరటంతో చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ కాజ్‌వేలను మూసివేశారు. మూసారాంబాగ్ కాజ్‌వే పక్కనే నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జిని సైతం వరద నీరు తాకింది. నార్సింగి, హిమాయత్‌సాగర్ వద్ద సర్వీస్ రోడ్డును మూసివేశారు. మంచిరేవుల – నార్సింగి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పూరానా పూల్ బ్రిడ్జి వద్ద మూసీ ప్రమాదకర స్థాయికి చేరింది. శివాలయం నీటమునిగింది. ఆలయ పూజారి కుటుంబం గుడిలోనే చిక్కుకుపోవడంతో హైడ్రా సిబ్బంది క్రేన్‌రీ సాయంతో బయటికి తీసుకొచ్చారు. మూసీ వరద ఉధృతిపై అధికారులతో సీఎం రేవంత్ ఆరా తీశారు. ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ, విద్యుత్తు విభాగాలన్నీ అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు.

**కాస్త తగ్గిన వరద**

మూసీ నదికి శనివారం సాయంత్రానికి వరద ఉధృతి తగ్గుముఖం పట్టింది. జంట జలాశయాల నుంచి మూసీలోకి వదులుతున్న వరద 36 వేల క్యూసెక్కుల నుంచి 15 వేల క్యూసెక్కులకు తగ్గింది. ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 9,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా, 11 గేట్లు తొమ్మిది అడుగుల మేర ఎత్తి దిగువకు 9,284 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. హిమాయత్‌సాగర్‌కు ఎగువ నుంచి 7,000 క్యూసెక్కుల వరద వస్తుండగా, నాలుగు గేట్లు 5 అడుగుల మేర ఎత్తి దిగువకు 6,420 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు



**రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో వర్ష భీభత్సం**

రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో శనివారం భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగాయి. వీర్‌శెట్టిపల్లి, సంగెంకలాన్, జీవన్గీ గ్రామాలను వరద చుట్టుముట్టింది. ఓగిపూర్ సమీపంలోని సిమెంట్ ఫ్యాక్టరీకి వెళ్తూ జుట్టూరు వాగులో చిక్కుకున్న ఇద్దరు లారీ డ్రైవర్లను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. కాగ్నా నది ఉధృతికి యాలాల మండలంలోని కోకట్ బ్రిడ్జి తెగిపోయింది. దీంతో తాండూరు, పరిగి, హైదరాబాద్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. విశ్వనాథ్‌పూర్ వాగు దాటే క్రమంలో కొందుర్గు మండలం వెంకిర్యాలకు చెందిన లింగమయ్య (42) కొట్టుకుపోయి మరణించాడు. కోట్‌పల్లి మండలం కొత్తపల్లికి చెందిన చింతకింది రవికుమార్ (35) కొత్తపల్లి చెరువు అలుగులో కొట్టుకుపోయిన చనిపోయాడు. బషీరాబాద్ మండలం జీవన్గీలోని కాగ్నా ఒడ్డున ఉన్న గోశాలను వరద ముంచెత్తటంతో గోవులను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సంగారెడ్డి జిల్లాలో శనివారం కూడా భారీ వర్షాలు కురిశాయి. మనూరు మండలంలో 9.2 సెం.మీల వర్షపాతం రికార్డయింది. సదాశివపేట మండలం పెద్దాపూర్‌లో ఉన్న హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు పంప్‌హౌజ్ పూర్తిగా నీట మునిగింది. దీంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలకు నీటిసరఫరాలో అంతరాయం ఏర్పడింది. కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామ శివారులో రహదారి కొట్టుకుపోవటంతో సదాశివపేట, టేకులపల్లి, అనంతసాగర్, మోమిన్‌పేటల వైపు రాకపోకలు నిలిచిపోయాయి. మునిపల్లి మండలంలో పంటలు నీట మునిగాయి. పత్తి, సోయా పంటలు దెబ్బతిన్నాయి. జహీరాబాద్ ప్రాంతంలో కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొండాపూర్ మండలంలో 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# స్వదేశీ 4జి నెట్‌వర్క్ వచ్చేసింది



కూడా ఉన్నాయి. ఈ టవర్లను దాదాపు రూ. 37,000 కోట్ల ఖర్చుతో పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. స్వదేశీ 4 జి నెట్ వర్క్ ప్రారంభంతో ,సొంతంగా టెలికాం పరికరాలను తయారుచేసే డెన్మార్క్, స్వీడన్ , దక్షిణకొరియా,చైనా,వంటి దేశాల సరసన భారతదేశం చేరింది. భారతదేశంలో తయారు చేసిన నెట్ వర్క్ క్లౌడ్ ఆధారితమైనది. భవిష్యత్ లో 4 జి నెట్‌వర్క్‌ను సులభంగా 5జి నెట్ వర్క్ కు అప్ గ్రేడ్ చేసే అవకాశం ఉందని ఓ అధికారి తెలిపారు. ఈ ప్రారంబంతో ఒడిశా లోని 2,472 గ్రామాలతో పాటు, దేశం వివిధ ప్రాంతాల్లో 26,700 పైగా గ్రామాలకు 4 జి నెట్ వర్క్ అందుబాటులోకి వస్తుంది. కొత్తగా మరో 20 లక్షల చందా దారులకు సేవలు అందిస్తుందని బిఎస్ ఎన్ ఎల్ పేర్కొంది. ఈ టవర్లు అన్నీ సౌరశక్తితో పనిచేస్తాయి.

## 'స్థానిక' ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తాం

### పద్మశాలీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

### కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో మంత్రులు పొన్నం, తుమ్మల

గన్‌ఫౌండ్రి (హైదరాబాద్): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలుకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి జీవో 9ని ముదుదల చేసినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం రవీంద్రభారతిలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రయిలో పురుడు పోసుకున్న అన్ని ప్రజా ఉద్యమాలకు ప్రత్యక్ష సాక్షి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన జీవితం.. తెలంగాణ ఉద్యమం పరస్పరం పెనవేసుకున్నాయని కొనియాడారు. రిజర్వేషన్లను కాపాడుకోవాలని, అందుకోసం బీసీ సంఘాలు ఐక్యంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. పద్మశాలీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే పద్మశాలీలతో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కీర్తించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చేనేత కార్మికులకు రుణమాఫీ చేశామని, బతుకమ్మ చీరల తయారీతో కార్మికులు నిలదొక్కుకునేలా, చేనేత రంగానికి అండగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మేయర్ విజయలక్ష్మి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కార్పొరేషన్ చైర్మన్లు ఈ అనిల్, మెట్టు సాయికుమార్, అఖిల భారత పద్మశాలి సంఘం నేతలు కామర్థపు మురళి, అవ్వారి భాస్కర్, జగన్నాథం, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదలైంది. ఎల్లుండి(సోమవారం, సెప్టెంబర్ 29) నుంచి అనర్హత పిటిషన్లపై విచారణ ప్రారంభం కానుంది. అనర్హత పిటిషన్లపై ఎల్లుండి నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. ఎల్లుండి ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను విచారించనున్నారు. 12 గంటలకు కాలె యాదయ్య, ఒంటిగంటకు మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం 3 గంటలకు బండ్ల కృష్ణమోహన్ విచారణకు హాజరుకానున్నారు. అక్టోబర్ 1న మరోసారి విచారణ కొనసాగనుంది. కాగా, పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌లు నిన్న (శుక్రవారం) రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిశారు. మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒక్కో ఎమ్మెల్యే స్పీకర్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. స్పీకర్ ఇచ్చిన నోటీసులకు సమాధానమిచ్చేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్‌ను కోరినట్టు సమాచారం. అయితే, ఎమ్మెల్యేలకు ఇచ్చిన నోటీసులపై ఈ నెల 29వ తేదీ నుంచి స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రత్యక్ష విచారణకు ఇవాళ షెడ్యూల్ విడుదలైంది.

## ప్లాన్‌తోనే ఎంజీబీఎస్‌ను ముంచేశారు: కేటీఆర్

కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించాడు. కొడంగల్ రేవంత్‌రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్‌రెడ్డి చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టుకుపోతుంది. తెలంగాణకు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. కొడంగల్‌కు తిరుపతిరెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డిలు రిబ్బన్ కట్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్లాన్ ప్రకారమే ఎంబీబీఎస్ బస్టాండ్‌ను ముంచాడు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15గేట్లు తెరిచారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంబీబీఎస్ బస్టాండ్ మునిగింది. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుంది" అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# ఇక విదేశీ పర్యాటకులకు.. గమ్యస్థానం తెలంగాణ

ఆకర్షించే లక్ష్యాన్ని నిర్దేశించాను. దాన్ని కూడా సాధించే సత్తా తెలంగాణకు ఉంది. హైదరాబాద్‌లో చార్మినార్, గోల్కొండ కోటలాంటి చారిత్రక ప్రాంతాలున్నాయి. రాష్ట్రంలో కవ్వాల్, అమ్రాబాద్‌లాంటి పులుల అభయారణ్యాలున్నాయి. రామప్ప, వేయిస్తంభాల దేవాలయాల్లాంటి ఆధ్యాత్మిక ప్రాంతాలున్నాయి. వెరసి ఇప్పుడు తెలంగాణ ఓ గొప్ప పర్యాటక గమ్యం కాబోతోంది. పాత నగరం ఓల్డ్ సిటీ కాదు, ఒరిజినల్ సిటీ. ఆ ఖ్యాతిని మళ్లీ పునరుద్ధరించబోతున్నాం.'అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

**వారికెందుకో బాధగా ఉంది: భట్టి విక్రమార్క**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విదేశీ పర్యాటకులను ఆకర్షించే స్థాయిలో పర్యాటక రంగం పురోగమిస్తుండటంతో కొందరికి ఎందుకో బాధగా ఉంటోందని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పేర్కొన్నారు. భాష, ప్రాంతం అన్న భేదం లేకుండా అందరినీ అక్కున చేర్చుకుంటున్న తెలంగాణ, ఇప్పుడు విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే రీతిలో ముందుకు సాగబోతోందన్నారు. రెండు జీవనదుల మధ్య వెలిసిన ఈ దక్కన్ పీఠభూమి ఇప్పుడు ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ పర్యాటక రంగంలో కొత్త యుగం ప్రారంభమైందని పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప ర్యాటక రంగం అంటే కేవలం దర్శనీయ స్థలాలకే పరిమితం కాదని, రాష్ట్రాన్ని ఆర్థిక శక్తిగా, ఉపాధి కల్పనగా మార్చటాని కి దోహదం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, డీజీపీ జితేందర్, పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి, నిథిమ్ డైరెక్టర్ వెంకటరమణ, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ ఎండీ ప్రియాంక తదితరు లు హాజరయ్యారు. అనంతరం 37సంస్థలతో పర్యాటక శాఖ పెట్టుబడికి సంబంధించిన అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా పర్యాటక రంగానికి దోహదం చేసిన హోటళ్లు, రిసార్టులు, సోషల్ మీడియా, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీల్లో ఉత్తమ పురస్కారాలను అందజేశారు.

# మదమంచి నాగసాయి జన్మదిన సందర్భంగా

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.....

మియాపూర్ వార్త మిర్రర్ : యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోదరుడు మదమంచి నాగసాయి జన్మదినం సందర్భంగా మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తితో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ."సేవలోనే ఆనందం %-% అన్నదానంలోనే ఆరాధన" అనే నినాదంతో, ఈ కార్యక్రమాన్ని మియాపూర్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఎంతో వైభవంగా నిర్వహించి, ఆకలితో ఉన్న వారికి భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..అన్నదానం కన్నా గొప్ప దానం మరి ఏమి లేదు. మేము చేపడుతున్న ప్రతి కార్యక్రమం వెనుక సమాజ సేవే ప్రధాన లక్ష్యం. మదమంచి నాగసాయి జన్మదినాన్ని స్మరణీయంగా మార్చడానికి ట్రస్ట్ ద్వారా ఈ అన్నదానాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది అన్ని అన్నారు. ఆకలితో ఉన్నవారికి భోజనం అందించడం నిజమైన పూజ. ఈ సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ యువత ముందుండి, సమాజం కోసం పని చేయాలని నా ఆకాంక్ష. ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని సమాజాన్ని సేవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చాను. అలాగే, యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహించే సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి రాజకీయ రంగంలో కూడా అందరి మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందిస్తూ, ఈ కార్యక్రమం గొప్ప పరిణామంగా నిలిచిందని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాంచందర్ గౌడ్, బాలమురళి,



సుబ్బరాయుడు, వీరభద్రరావు, రమణ, సుబ్బారెడ్డి, రాధాకృష్ణ, గోకినేని రమేశ్, మదమంచి వంశీ, దినేశ్ గౌడ్, కార్తిక్, బుచ్చిబాబు, రాహుల్, సతీష్, యలమంచి ప్రవీణ్, మధు, కామినేని వాసు, రమేశ్, బాబు, వీర, నిఖిల్, రాకేష్, జానేశ్వరరావు, శివ తదితరులు, పెద్దలు మరియు యువతీయువకులు ఘనంగా పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా.. డి.రాందాస్



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా కందుకూరులో టిడబ్ల్యూజేఎఫ్ మూడో మహాసభలు ఘనంగా నిర్వహించారు ఈ సభ అనంతరం రంగారెడ్డి జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది అందులో భాగంగా బాలాపూర్ నవ తెలంగాణ రిపోర్టర్ రాందాస్ ను టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా రామదాసు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నన్ను ఎన్నికున్నందుకు జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక దన్యవాదాలు ఇప్పుడు మరింత బాధ్యత పెరిగింది ఇక నుండి జర్నలిస్టులు సమస్యలపై, అభ్యున్నతి కోసం జర్నలిస్టుల అందరి సహకారంతో నా శక్తికి మించి కృషి కృషి చేస్తానని అన్నా నా గెలుపు సహకరించిన జర్నలిస్టు మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా

## ప్రజా ప్రభుత్వము పేదవారి అభివృద్ధి కోసం కృషి చేస్తుంది



ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మిర్యాలగూడ, సెప్టెంబర్ 27:-( వార్త మిర్రర్) స్వాతంత్ర సమర యోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూకొండా లక్ష్మణ్ బాపూజీ నిజమైన ప్రజానాయకుడు. మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ సాధించే వరకు ఏ పదవీ చేపట్టనని మాట ఇచ్చి ఆచరించిన మహనీయుడన్నారు. వారి మాటలు, చేతలు నేటి తరానికి స్ఫూర్తి అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం నేటి రోజున పేదవారి అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తోందన్నారు. వారి ఆశయాలు సాకారం చేసే దిశగా కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టర్ జె.రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మాజీ కౌన్సిలర్లు ఎం.నర్సిరెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, చిలుకూరు శ్యాం రమాదేవి, బావండ్ల పాండు, రుణాల్ రెడ్డి, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.సలీం, కాంగ్రెస్ నాయకులు జి. జానకిరాంరెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ జి. అంజయ్య, సత్యనారాయణ, రాములు, కార్యకర్తలు ముఖ్యులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

మిర్యాలగూడ సెప్టెంబర్ 27:-( వార్త మిర్రర్) తెలంగాణ నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శనివారం మిర్యాలగూడ మున్సిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త, తెలంగాణ ఉద్యమానికి అగ్రగామి నాయకుడు. ప్రజాసంక్షేమం, న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన జీవితం, విలువలు భవిష్యత్ తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, టిపిఎస్ కె. అంజయ్య,సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, అకౌంటెంట్లు ధనుంజయ, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు

మిర్యాలగూడ ,సెప్టెంబర్ 27:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్వి గార్డెన్స్ లో శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీల అనంతరం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని సుమారు 50 మంది గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ సతీమణి మాధవి గర్భిణీలకు పూలు, పండ్లు, చీరె, గాజులు సమర్పించి ఘనంగా శ్రీమంతాలు వేడుకలా నిర్వహించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ అర్బన్, దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్లు రేఖల మమత, ఎన్. చంద్రకళ,సూపర్వైజర్లు పద్మ, నాగమణి, లీలాకుమారిబ్లాక్ కో ఆర్డినేటర్ కవిత పాల్గొన్నారు.

## వై ఏ ఆర్ లో కనకదుర్గ అమ్మవారిని

## దర్శించుకున్న ..యేలిమేటి అమరేంద్ర రెడ్డి,



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నవరాత్రులు సందర్భంగా విమానాశ్రయానికి సమీపంలో ఉన్న వై ఎ ఆర్ ఫాంహౌస్ వెలసిన కనకదుర్గ అమ్మవారి కాంటెస్టెడ్ ఎం ఎల్ ఎ టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేంద్ర రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ అమ్మవారి దయ ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు



## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 27( వార్త మిర్రర్):

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ జాతిపిత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, 1969 సంవత్సరంలో తన యొక్క మంత్రి పదవిని, గడ్డి పోసల విసిరి పారేసిన, తెలంగాణ పార్టీ కోసం తన సొంత ఇంటిని, పార్టీ కార్యాలయానికి, వదిలివేసిన, గొప్ప నాయకుడు, బీసీ, సుమారు 135,కుల సంఘాలను ఏర్పాటు చేపించిన ,చేనేత సహకార సంఘాలా రూపకర్త, బీసీ పక్షపాతి, ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ జయంతి సందర్భంగా, అతని విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ, అధ్యక్షులు సురపల్లి శివాజీ, ఉపాధ్యక్షులు వంగర రఘు, కోశాధికారి సూరపల్లి వెంకటేశం, సభ్యులు ససూరపల్లి జవహర్, పద్మశాలి సంఘం, అధ్యక్షులు సుర పెల్లి జనార్ధన్, ఉపాధ్యక్షులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, చేనేత సహకార సంఘం మేనేజర్, విడం వెంకటేశం, పద్మశాలి సంఘం నాయకులు, కర్నాటి మారయ్య, మేకని యాదగిరి, పగిడిమర్రి విష్ణు, గంజి వేణు, గోశిక విష్ణుమూర్తి,కర్నాటి నరేష్ కుమార్, ఏలే అశోకు, పగిడి మర్రి దశరథ, మేకని బిక్షపతి, దువ్వ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు

## కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం

### కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల వారిని రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధి కి ఇది నిదర్శనం అగ్రవర్ణమైన సీఎం రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి,మంత్రి వర్గం బిసి రిజర్వేషన్లు అమలు కోసం అహర్నిశలు కృషి చేసారు. బిసి సమాజం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరపున వారికి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసేందుకు కృషి చేసింది. రాజకీయ, సాంకేతిక, న్యాయ పరమైన, రాజ్యాంగ పరమైన అన్ని రకాల చర్యలు తీసుకొని ఇప్పుడు జీవో ఇచ్చింది దేశంలో ఒక పకడ్బందీగా, కులఘనన చేపట్టి, బీసీ కమిషన్ వేసి అన్ని రకాలుగా సాంకేతికంగా సమాచారాన్ని సేకరించి రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో ఇచ్చింది. ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి కి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న తపనకు నిదర్శనం అన్ని వర్గాలు సహకరించి రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు ఉప్పల లింగస్వామి



## కిష్టంపేట భవాని సేన ఆధ్వర్యంలో అన్నప్రాసద వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో శ్రీభవాని సేన ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన కనకదుర్గ దేవి ఆరవ రోజు శ్రీ లలితా దేవి అవతారంలో దర్శమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రతీ రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ తమ భక్తిని చాటి కుంటున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



## రేపటి ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం: కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 : రేపు కందుకూరు మండలం మీరా?న్ పేటలో ఫ్యూచర్ సిటిలో భూమిపూజ, శిలాఫలకం ఆవిష్కరణకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రేపు ముఖ్యమంత్రి పాల్గొనే స్థలాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. మామిడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారు సహా కాంగ్రెస్ నాయకులు. పాల్గొన్నారు అనంతరం కేఎల్ఆర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గాన్ని మహానగరం మార్చుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.




## శిల్పారామం లో బతుకమ్మ సంబరాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సంబరాలు అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియువీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.



## ఘనంగా చబ్రోలు నరేష్ జన్మదిన వేడుకలు....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ లో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆర్మీ సభ్యులు, ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, ఎం ఆర్ కే చౌదరి, బాషా, శ్రీను, వినోద్ చౌదరి, నాని, ప్రసాద్, శ్రీకాంత్, పెద్దబాబు, రాజేష్, సింహం, అభి, కమలాకర్ లు చబ్రోలు నరేష్ (నాని) పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి ఆయన చే కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం, సద్భావనకు చిహ్నంగా వారి జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించారు. సమాజ సేవలో ఆయన మంచి ఆరోగ్యం, ఆనందం నిరంతర విజయం కోసం కోరుకోవడం నిజంగా అర్థవంతమైనది గా నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు.



## సంస్థాన్ లో ఘనంగా

## కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి ఉత్సవాలు

### పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 27( వార్త మిర్రర్): నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం గైర్ ముల్కీ ఆందోళన తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ దేశానికి చేసిన సేవలు అమోఘమని చేనేత కుటుంబంలో జన్మించడం చాలా గౌరవ కారణమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు, ఈ యొక్క కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం సభ్యులు గర్దాస్ రాఘవేంద్ర, సూరపల్లి గణేష్,సింగం భాస్కర్, సంగిశెట్టి నరేష్, గుర్రం సత్యనారాయణ, గంజి రాజేష్, దోర్నాల శివ స్వామి, తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పి హెచ్ డి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా అందుకున్న - తడికమల్ల డాక్టర్ నాగేశ్వరరావు

**భవిష్యత్తులో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పనిచేయడం నా లక్ష్యం - డాక్టర్ నాగేశ్వరరావు**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ఖమ్మ జిల్లా వాసి కి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ నుండి పి. హెచ్.డి. (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) పట్టా అందుకున్న డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల విద్యా ప్రయాణం విభిన్న సంస్థలలో స్థిరమైన నైపుణ్యంతో గుర్తించబడింది. ఈ ప్రయాణానికి పునాది తెలంగాణ స్థానిక విద్యా వ్యవస్థలో ప్రారంభమైంది, 1 నుండి 10 తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్), సిరిపురం,(కే జి) వైరా మండలం మరియు ఖమ్మం డీస్టిక్, తెలంగాణ రాష్ట్రంలోని వైరా మండల్‌లో విద్యనభ్యసించారు. డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల తరువాత ఖమ్మంలోని వాజిర్ సుల్తాన్ కళాశాల నుండి అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ (బీటెక్) పొందారు, ఉన్నత ఇంజనీరింగ్ అధ్యయనాలకు పునాది వేశారు. దీని తరువాత పశ్చిమ బెంగాల్‌లోని ప్రఖ్యాత ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్ (ఐఐటి – కేజీపి) నుండి ప్రతిష్టాత్మక పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ (ఎంటెక్) పొందారు, అక్కడ డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల టెలికమ్యూనికేషన్ సిస్టమ్స్ ఇంజనీరింగ్‌లో ప్రత్యేకత పొందారు. చివరి దశ, పిహెచ్‌డి (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ), వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ ఐ టి) నుండి ప్రొఫెసర్ అమర ప్రకాశ రావు మార్గదర్శకత్వంలో స్మార్ట్ యాంటెన్నా బీమ్‌ఫార్మింగ్ మరియు ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ రంగంలో పూర్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ సాంకేతిక సంస్థ అయిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ ఐ టి)వరంగల్‌లో "ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మల్టీ-స్ట్రక్చర్డ్ యాంటెన్నా అర్రేస్ ఫర్ ఆప్టిమైజ్డ్ బీమ్‌ఫార్మింగ్ ఇన్ వైర్‌లెస్ కమ్యూనికేషన్స్" లో ఆయన పరిశోధన చేశారు. విద్యాపరమైన విజయాలకు మించి, డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల ఈ రంగానికి 13 సంవత్సరాలకు పైగా గొప్ప బోధనా అనుభవాన్ని తెచ్చిపెట్టారు. ఈ విస్తృత పదవీకాలంలో డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల యువ ఇంజనీరింగ్ మనస్సులను పెంపొందించడంలో చురుకుగా పాల్గొనడం, వివిధ సంస్థలలో పాఠ్యాంశాల



అభివృద్ధి, పరిశోధన మార్గదర్శకత్వం మరియు సంస్థాగత వృద్ధికి గణనీయంగా దోహదపడటం చూశారు. ప్రస్తుతం ఆయన తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం అయినటువంటి అనురాగ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన తన పరిశోధనా రంగంలో అనేక పరిశోధనా వ్యాసాలను ప్రఖ్యాత పత్రికలలో ప్రచురించారు. ఇంకా అయన రీసెర్చ్ ఫ్యూచర్ లో కొనసాగాలని వారి శ్రేలోబిలాషు మరియు వారి గురువులు ఇంకా కుటుంబ సభ్యులు డాక్టర్. నాగేశ్వర్ రావు తడికమల్ల గారికి మంచి ఆరోగ్యం ఇవ్వాలి అని ఆ దేవుడిని కోరుతున్నారు. అనేక ఆటంకాలను, ఆరోగ్యపరమైన సమస్యలను, మరియు ఆర్థిక ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొని, డా. నాగేశ్వర రావు తాడికమళ్ళ గారు చిట్టచివరికి తమ ప్రతిష్ఠాత్మక పీహెచ్.డి. (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) పట్టాను విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన పరిశోధనా పరిశోధన భవిష్యత్తులోనూ కొనసాగాలని, డా. నాగేశ్వర రావు తాడికమళ్ళ గారికి మంచి ఆయురారోగ్యాల తో ఉండాలని ఆయన శ్రేయోభిలాషులు, గురువులు, మరియు కుటుంబ సభ్యులు ఆ భగవంతుడిని కోరుకుంటున్నారు. భవిష్యత్తులో అతను ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పని చెయ్యాలి అని అయన కోరిక.

# అల్లీపూర్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో మార్కండేయ పద్మశాలి సేవా సంఘం సొంత భవనంలో శనివారం రోజున కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు అందరూ వచ్చి కొండా లక్ష్మణ్ బాపూజీకి పూలమాల అలంకరించి కొబ్బరికాయ కొట్టి ఘన నివాళులు స్మరించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కుల సంఘ సభ్యులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ 1915 సెప్టెంబర్ 27 కొమరంభీం జిల్లా వాకండి గ్రామంలో జన్మించాడు. స్వాతంత్ర ఉద్యమంలో నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. 1952లో శాసనసభ్యుడుగా ఎన్నికయ్యాడు. 1969లో తన మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త. 2009- 2012లో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు .తెలంగాణ ఉద్యమ సమయంలో నిరాహార దీక్ష చేసిన ఏకైకవ్యక్తి ముద్దుబిడ్డ పద్మశాలి కొండ లక్ష్మణ్ బాపూజీ. రాష్ట్ర చేనేత సహకార రంగానికి కృషి చేశాడు అని సంఘ సభ్యులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి ఉపాధ్యక్షులు పోతు సత్యం ప్రధాన కార్యదర్శి మిట్టపెల్లి రాజేందర్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం,



సంయుక్త కార్యదర్శి అనుమల్ల మల్లేశం, నామని లక్ష్మీ నరసయ్య, శేఖర్, సుమన్ మోర వెంకటేశ్వర్లు, గణేశం శివకుమార్, సభ్యులు సిరిపురం రాజ్ కుమార్, శివకుమార్, ఆనంద్ ,సాయి సుభాష్ గుట్ట శీను, పోతు శీను అనుమల్ల రాజ్ కుమార్, రాజేందర్,రవి తదితరులు కుల బంధువులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి గ్రామంలో జాబ్ మేళా

**- ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

కల్వకుర్తి సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-వంగూర్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతోటాస్క్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది.ఈ జాబ్ మేళా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం, ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలు స్థానిక నిరుద్యోగ యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముందుకు వచ్చాయి.ముఖ్యంగా ఫోక్స్ కాం ముఖ్య ప్రతినిధుల బృందం స్వయంగా హాజరై ఉచిత బస్సు సౌకర్యంతో పాటు బోజన వసతితో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని సుంకిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి స్వగ్రామంలో జాబ్ మేళ నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని,గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మా టాస్క్ యొక్క ప్రధాన లక్ష్యమని,ముఖ్యమంత్రి, ఐటీ శాఖామంత్రి సూచనలతో తెలంగాణ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను అందించేందుకు ఒక వేదికగా టాస్క్ ( తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్)ముందుకు వెళ్తుందని,టాస్క్ యొక్క ప్రధాన ఉద్యేశ్యం తెలంగాణ యువతకు ప్రపంచ




స్థాయి శిక్షణ,స్కిల్స్ అందించడంతో పాటు,కాలేజీల్లో చదివే విద్యార్థులను పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో తీర్చిదిద్ది,ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని, వీటితోపాటు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం వల్ల తెలంగాణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను సులభంగా అందించగల్గుతున్నామని తెలియజేశారు.ఈ జాబ్ మేళాకు పెద్ద ఎత్తున స్థానిక యువత హాజరై అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలోడి.ఎల్.పి.ఓ. నర్సిరెడ్డి, స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ కృష్ణ రెడ్డి,మాజీ సర్పంచ్ పర్వతాలు,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు బొజ్జా వెంకట్ రెడ్డి,ఎనుముల వేమా రెడ్డి,పార్టీ గ్రామ అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ మరియు వీరితోపాటు ప్రతినిధుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేడే మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 27:- నల్గొండ జిల్లా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి సెప్టెంబర్ నెలలో చివరి ఆదివారం పాలకవర్గానికి సభ్యులైన మిల్లర్లు ఎన్నుకుంటారు.ఈ ఎన్నికల్లో 2025-2027 నూతన కార్యవర్గ ఎన్నికల్లో 90 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ నూతన పాలకవర్గం ఎన్నికలు ఈనెల 28న ఉదయం 10 గంటలకు మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పందిరి రవీందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించనున్నారని ప్రకటించారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మధ్యాహ్నం 12:30 గంటల వరకు పూర్తి చేసి, ఉపసంహరణకు అర్ధ గంట సమయమిచ్చి అవసరమైతే పోలింగ్ మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు. మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి- 1, కార్యదర్శి- 2, కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ వేసే సమయానికి ఏ స్థానానికి ఎవరెవరు పోటీ చేస్తారనే విషయంపై ఉత్కంఠ



నెలకొంది. ఎవరెవరు పోటీ చేస్తారు పోటీ చేసేందుకు ఎవరు ముందుకు వస్తారో అనే విషయం మరి కొద్ది గంటలలో తేలనున్నది.

# శ్రీ మహంకాళి దేవాలయ కమిటీ నెలకొల్పిన శ్రీదుర్గాదేవి ప్రతిష్ట మండపంలో పూజలు

**దుర్గామాత పూజలో పాల్గొన్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్**



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి నాగోల్ గ్రామంలో శ్రీ మహంకాళి దేవాలయ కమిటీ, శ్రీ చండీ శక్త ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గామాత ప్రతిష్ట మండపంలో నవరాత్రుల



ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అమ్మవారి పూజలో పాల్గొన్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి దేవాలయ కమిటీ ,శ్రీ చండీ శక్త మండలి సభ్యులు శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులకు నాగోల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# గ్రామ దేవత ఆలయం లో ఘనంగా గాజుల పండుగ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలోనీ గ్రామ దేవత పోచమ్మ ఆలయంలో మహిళలు ఘనంగా గాజుల పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు,ఆడ పిల్లలు అంత కలిసి ఒకరికొకరు సాంప్రదాయ పద్ధతిలో పసుపు, కుంకుమ ధరిస్తూ, గాజులు వేసుకొని పండుగ సందడి చేశారు. అనంతరం పల్లె సంస్కృతి ప్రతిబింబించేలా ఉయ్యాల ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అందరూ కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవత పోచమ్మ కు తమ పిల్ల పాపలు, కుటుంబ సభ్యులు, పంటలు బాగుండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# రైతుల హక్కుల కోసం బి కే ఎస్ ఉద్యమం.. బి కే ఎస్ రాష్ట్ర సమావేశంలో జగిత్యాల జిల్లా కమిటీ..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27

భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా బికేఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. భారతీయ కిసాన్ సంగ్ గ్రామస్థాయిలో బోలోపేతంపై ఈ సందర్భంగా చర్చించారు. పార్టీలు వేరైనా రైతులంతా ఒకటే అని నినాదం తో రైతుల హక్కుల కోసం ఉద్యమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాసారం భూమరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప రాజేందర్, కసిడి లక్ష్మారెడ్డి, రావుల లింగారెడ్డి, సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నోముల నరసింహారెడ్డి, ముద్ద%శీ% గంగారెడ్డి, చల్ల సురేందర్, మిట్టపల్లి తిరుపతిరెడ్డి, కట్ట రవీందర్, కుసరి ప్రభాకర్, కర్నూబాజా శేఖర్, మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఆత్మీయతను చాటిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి, సెప్టెంబర్ 27 (వార్త మిర్రర్ ప్రతినిధి):ఊర్కొండ మండలంలోని ఇప్ప పహాడ్ గ్రామానికి చెందిన బుద్ధుల బుచ్చమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందారు. ఈ విషాద వార్తను బీజేపీ నాయకుల ద్వారా తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతురాలి కుటుంబాని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఈ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఏ ఆపద వచ్చినా నేనున్నాను" అని భరోసా ఇచ్చారు. బుచ్చమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఆ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నారాయణ సుందర్ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కానుగుల బుచ్చయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు దుబ్బ రాములు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాములు, కొండ రమేష్, కరుణాకర్ రెడ్డి, పెద్దిరాజు, రాజు, శీను, జంగయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల మదర్ డెయిరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి షాక్...

**విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు.**

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...

ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల మదర్ డైరీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ముగ్గురు అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బలపర్చిన అభ్యర్థి కుంచాల ప్రవీణ్ రెడ్డికి పోలైన 9 ఓట్లు రావడం కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ అని చెప్పొచ్చు.బీఆర్ఎస్ అభ్యర్థులు రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డికి 154 ఓట్లు,సందిల భాస్కర్ కు 240 ఓట్లు,కర్నాటి జయశ్రీకి 172 ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు. అనంతరం మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ లతో కలిసి తెలంగాణ భవన్ కు చేరుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిశారు. విజయం సాధించిన రచ్చ లక్ష్మీనరసింహారెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సేవా పక్షంలో భాగంగా

## దివ్యాంగులకు సన్మానం చేసిన బిజెపి నాయకులు...

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతిని...

భారత ప్రధాని నరేంద్ర మోదీజీ జన్మదినోత్సవం నుండి గాంధీ జయంతి వరకు తలపెట్టిన సేవా పక్షంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సన్మానం చేశారు. పార్టీ కార్యాలయం దగ్గర జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి దివ్యాంగులకు సన్మానం చేసిన అనంతరం మాట్లాడుతూ సేవాపక్షాన్ని పురస్కరించుకుని పదిహేను రోజుల పాటు మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్, కళాకారులకు, నిరుపేదలకు, దివ్యాంగులకు సన్మానం సేవలు చేయడం తదితర కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు వేల రూపాయలు పెన్షన్ ఇప్పించేందుకు బిజెపి ఆధ్వర్యంలో కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్, తోకల రవీందర్, పల్లెగోని చంద్రమౌళి, చిట్టిప్రోలు వెంకటేశం, రామలింగం, మంచుకొండ సాగర్, ఇరిగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ ,సబ్ కలెక్టర్ అమిత్

### పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ సెప్టెంబర్ 27:-( వార్త మిర్రర్) రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్వి గార్డెన్స్ లో నియోజవకర్గవ్యాప్తంగా 400 మంది లబ్ధిదారులకు రూ.4.64కోట్ల కల్యాణలక్ష్మీ, 250 మంది లబ్ధిదారులకు రూ.90.50లక్షల షాదీముబారక్ చెక్కులను సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కలిసి ఆయన పంపిణి చేసి మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో తెలంగాణాలో పేదలకు సన్నబియ్యం, రేషన్కార్డులు పంపిణి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తోతోపాటు, ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతుగా పాటుపడుతున్నట్లు తెలిపారు. తన కుమారుడు రిసెప్షన్ను రద్దు చేసుకోని రూ.2కోట్ల డబ్బును రైతుల సంక్షేమానికి అందించామన్నారు. శ్రీ శ్రీనివాస కల్యాణమస్తు పెళ్లి కానుకను విజయదశమి నుంచి పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటి మెప్మా ఆధ్వర్యంలో బ్యాంక్ లింకేజీ కింద 19 మహిళా సంఘాలకు రూ.3.64కోట్ల విలువ గల చెక్కులను ఆయన అందించారు. కార్యక్రమంలో డీఎస్పీ కె.రాజశేఖర్రాజు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆయా మండలాల తహసీల్దార్లు సురేష్ కుమార్, పుష్పలత, రాగ్యానాయక్, పాల్గొన్నారు



## నవదుర్గ సేవ సమితి అద్వర్యం లో దుర్గమ్మకు ఘనంగా బోనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపెల్లి లో నవదుర్గ సేవ సమితి వారి అద్వర్యం లో ఆరో రోజు అమ్మవారు చండి అవతారములో దర్శనం ఇచ్చారు. గ్రామస్తులు దుర్గమ్మకు బోనాలతో నైవేద్యాలు సమర్పించారు. మహిళలు బోనాలా బిందెలతో ఊరేగింపుగా గ్రామ%శీ% లోని దుర్గమ్మ మండపానికి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటూ పాడిపంటలు బాగా పండాలని, వర్షాలు సంమృద్ధిగా కురవాలని వేడుకున్నారు. ఇట్టి కార్యక్రమములో మాతలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయటం జరిగింది.



## రాయికల్ చిన్నారుల భక్తి భావం

## ఆదర్శంగా నిలుస్తున్న శ్రీదుర్గా దేవి సేవాసమితి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 27:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన చిన్నారులు గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మికతలో విశిష్టమైన ముద్ర వేస్తున్నారు. శ్రీ దుర్గా సేవాసమితి ఏర్పాటుచేసి, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఐకమత్యంతో ముందుకు వచ్చి భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. తమ స్వచ్ఛంద ఆలోచనను ఆచరణలోకి తీసుకువచ్చిన ఈ చిన్నారులు, దుర్గా అమ్మవారిని ప్రతిష్ఠాపన చేసి భక్తి కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తున్నారు. చిన్న వయసులోనే భక్తి, ఐకమత్యం, సేవా భావాలను అలవరచుకోవడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. స్థానికులు ఈ చిన్నారుల ఆధ్యాత్మిక తపనను ప్రశంసిస్తూ, భవిష్యత్ తరాలకు వీరు స్ఫూర్తిదాయకమని పేర్కొంటున్నారు. కాగా వీరికి అశోక్ నగర్ కు చెందిన ప్రజలు చేదోడువాదుడుగా ఉంటూ భక్తి పారవశ్యం లో మునిగిపోతున్నారు.

# ఎంపీటీసీ, సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు








వార్తా మిర్రర్ చౌటుప్పల్, ప్రతినిధి సెప్టెంబర్ 27

చౌటుప్పల్ మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు, 26 సర్పంచ్ ల స్థానాలకు శనివారం రిజర్వేషన్ లను అధికారులు ఖరారు చేశారు. చౌటుప్పల్ డివిజన్ లోని చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, సంస్థాన్ నారాయణపురం, వలిగొండ, రామన్నపేట మండలాలకు సంబంధించిన వివిధ పార్టీల నాయకులు, ఆశావాహుల సమక్షంలో చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్డీవో వి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలాల వారీగా లాటరీ పద్ధతిలో బీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం, మహిళలకు 50 శాతం కేటాయిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేశారు. చౌటుప్పల్ మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలలో చిన్న కొండూరు ఎస్సీ మహిళ, దేవలమ్మ నాగారం ఎస్సీ జనరల్, ఆరెగూడెం బీసీ జనరల్, పంతంగి బీసీ జనరల్, దండుమల్కాపురం బీసీ జనరల్, పెద్ద కొండూరు బీసీ మహిళ, తూప్రాన్ పేట బీసీ మహిళ, కొయ్యలగూడెం జనరల్, నేలపట్ల జనరల్, పీపల్ పహాడ్ జనరల్, జై కేసారం జనరల్ మహిళ, స్వాములవారి లింగోటం జనరల్ మహిళ కు కేటాయించారు.సంస్థాన్ నారాయణపురం మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు, 31 సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు.నారాయణపురం: 1 బీసీ మహిళ నారాయణపురం: 2 ఎస్టి మహిళగుడిమల్కాపురం: ఎస్టి జనరల్సర్వేల్ :1 ఎస్టీ జనరల్సర్వేల్: 2 బీసీ జనరల్గుజ్జ : ఎస్సీ మహిళకంకణాలగూడెం: ఎస్సీ జనరల్పుట్టపాక: బిసి మహిళ జనగాం : బిసి జనరల్ వావిళ్ళపల్లి: బీసీ మహిళచిల్లాపురం: బీసీ జనరల్ పోర్లగడ్డ తండా: జనరల్ మహిళ పల్లగట్టు తండా : జనరల్చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలకు, సంస్థాన్ నారాయణపురం మండలంలోని 31 గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలకు, వార్డ్ మెంబర్ల స్థానాలకు ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యం లో అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు. చౌటుప్పల్ మండలంలో సర్పంచ్ రిజర్వేషన్ లు.....గుండ్లబావి ... బిసి జనరల్ఆరెగూడెం ...బిసి మహిళకాట్రేవ్ ... ఎస్సీ మహిళ పంతంగి ...ఎస్సీ మహిళఅంకిరెడ్డిగూడెం ... జనరల్ఎస్ లింగోటం ... జనరల్జై కేసారం... జనరల్ మహిళనేలపట్ల ... జనరల్ మహిళకుంట్ల గూడెం ... జనరల్పెద్ద కొండూరు ... బిసి మహిళ మసీదుగూడెం ... జనరల్చిన్నకొండూరు ... బీసీ జనరల్ధర్మోజి గూడెం ... ఎస్సీ జనరల్కొయ్యలగూడెం .. జనరల్ మహిళపీపల్ పహాడ్ ... బీసీ జనరల్డి నాగారం ... బీసీ మహిళ చింతలగూడెం ... జనరల్దామెర ... ఎస్సీ మహిళమల్కాపురం ... బీసీ మహిళతూప్రాన్ పెట్ ... జనరల్ మహిళఎల్లగిరి .. బీసీ మహిళఎల్లం బావి ...జనరల్ మహిళకైతాపురం ... బీసీ మహిళఅల్లాపురం ... బీసీ జనరల్ మందోళ్ళగూడెం ... బీసీ జనరల్ఎనగంటితండా ... ఎస్టి జనరల్"సంస్థాన్ లో సర్పంచ్ రిజర్వేషన్లు"అల్లందేవి చెరువు : బీసీ మహిళబోటి మీది తండా : ఎస్టీ మహిళచిల్లాపురం : ఎస్సీ జనరల్చిమిరియాల : బీసీ జనరల్డాకుతండ. : ఎస్టి జనరల్గుడిమల్కాపురం : బిసి జనరల్గంగములతండా.: ఎస్టీ జనరల్ గుజ్జ : ఎస్సీ మహిళజనగాం :బీసీ జనరల్ కడపగండితండా: ఎస్టి జనరల్కడిలబావితండా: జనరల్ మహిళకంకణాలగూడెం : బీసీ జనరల్కోర్ర తండా : ఎస్టీ మహిళకొత్తగూడెం : బీసీ జనరల్కోతులాపురం : ఎస్సీ మహిళలచ్చమ్మ గూడెం : జనరల్లింగంవారిగూడెం : బీసీ జనరల్ మల్లారెడ్డిగూడెం : జనరల్మరిబాయ్ తండా : ఎస్టీ జనరల్మహమ్మదాబాద్ : ఎస్సీ జనరల్సంస్థాన్ నారాయణపురం: బీసీ మహిళపల్లగట్టు తండా : ఎస్టి జనరల్పోర్లగడ్డ తండా : జనరల్ మహిళపుట్టపాక. : జనరల్ మహిళ రాచకొండ : ఎస్టి మహిళరాధానగర్ తండా. : ఎస్టీ మహిళ సర్వేల్ : బీసీ మహిళ తుభాయితండ : ఎస్టి జనరల్వావిల్లపల్లి : జనరల్ మహిళ వెంకంభావితండా. : ఎస్టి మహిళవాచ్య తండా : ఎస్టి మహిళ ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. కాగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో గతంలో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా జీవో ద్వారా 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వడానికి సవాలు చేస్తూ పలువురు కోర్టుకు వెళ్లడంతో ఎన్నికలు జరుగుతాయో లేదోనని రాజకీయ పరిశీలకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవా సమితి ఆధ్వర్యంలో 110 వ జయంతి వేడుకలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 27చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భమున బాపూజీ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ ప్రాంతము నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా డిప్యూటీ స్పీకర్గా పనిచేస్తూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేసిన మహా నాయకుడు చేతురొత్తులు కుల వృత్తుల వారలకు సహకార సంఘాలను నెలకొల్పి సంఘాల అభివృద్ధి కోసం పనిచేసిన సహకార దీప్తిక కొండా లక్ష్మణ్ బాబూజీ కి భారతరత్న ఇవ్వాలని భారత ప్రభుత్వాన్ని కోరుచున్నాము. సహకార సంఘాలను పటిష్టం చేసి కుల వృత్తుల వాళ్లకు చేతురుతుల వాళ్లకు పని కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుచున్నాము.చిన్న కొండూరు,భువనగిరి నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యే ఎన్నికై ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేసిన కృషి వలుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు అనునిత్యం పోరాటాలు చేసినటువంటి మహానాయకుడు వారి ఆశలను అనుగుణంగా నేటి యువతరం పని చేయాలని వారి ఆశయాలను నెరవేర్చాలని మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్,బాపూజీ సేవా సమితి అధ్యక్షులు,మండల టిడిపి అధ్యక్షులు శ్రీ బడుగు లక్ష్మయ్య కొనియాడినారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల ఎక్స్ ఎంపీపీ చిక్క నరసింహ, చౌటుప్పల మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి గోశిక కరుణాకర్, చేనేత సంఘం మాజీ అధ్యక్షులు గుర్రం రవీందర్, దేవస్థాన కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహ, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గోశిక వినయ్, అమృతం దశరథ, బడుగు శ్రీరాములు, టిడిపి మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, కార్యనిర్వాక కార్యదర్శి తడక కోటేశ్వర్, గుర్రం నరసింహ,బడుగు జయప్రకాష్, గోశిక బాలరాజు, గోశిక ధనంజయ, గోశిక ప్రభాకర్, పబ్బతి శేఖర్ గౌడ్, కందగట్ల మధు,చౌట దేవేందర్, తదితరులు పాల్గొన్నారు..




## బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్

ప్రజా పాలనలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి బతుకమ్మ సంబరాలలో దేవరకొండ పట్టణంలో ఆడ బిడ్డలతో, అధికారులతో కలిసి పాల్గొన్న శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది వర్గ భేదాలు లేకుండా తెలంగాణ ఆడబిడ్డలు అందరూ కలిసిమెలిసి నిర్వహించుకునే పండుగ అని అందుకే ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి గారి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ బతుకమ్మ పండుగను అధికారికంగా జరిపిస్తుందని అన్నారు.దేవరకొండ నియోజకవర్గ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## జల్సా కు ఆహ్వానం...

దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్:దేవరకొండ ఈద్గా కమిటీ %఑% మదర్స మిస్బ ఉల్ ఉలుమ్ ఇస్లాహే ముఅష్ రా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 5 న దేవరకొండ పట్టణం లోని స్థానిక ఆఖ్సా మస్జీద్ లో జరిగే జల్సా సీరతున్ నబీ కార్యక్రమంలో పాల్గొనవల సిందిగా శాసనసభ్యులు బాలు నాయక్ ను ఈద్గా కమిటీ ఆహ్వానించింది. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పలువురు ఈద్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలునాయక్ ను కలిసి జల్సాలో పాల్గొనవలసిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ యొక్క జల్సాలో సామూహిక వివాహాలు జరుపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహ్మద్ సాలార్ ఖదీర్, యండి ఖాజామైనుద్దీన్, యండి షబ్బీర్, యండి అతిఖ్, యండి ఇస్మాయిల్, యండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీగా రావిరాల యశస్విని::::::::

## యశస్విని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన ముసిని అంజన్



దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్

దేవరకొండ పట్టణానికి చెందిన రావిరాల వీరేందర్ కుమార్ సౌజన్యల కుమార్తె ఇటీవల విడుదలైన గ్రూపు - 1ఫలితాలలో 81 ర్యాంకు సాధించి డిఎస్పీగా ఎంపికయింది. తల్లిదండ్రులు వృత్తి రీత్యా ఉపాధ్యాయులు గా కొనసాగుతున్నారు. తన కుమార్తె డిఎస్పీగా ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సన్నద్ధం అయ్యిందని తెలిపారు. డీఎస్పీగా ఎంపికైన యశస్విని ఒకటి నుండి పదవ తరగతి వరకు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యను అభ్యసించింది అని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీగా ఎన్నికైన యశస్విని మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సహంతోనే తాను విజయం సాధించానని తెలిపారు. పద్మశాలి ముద్దుబిడ్డను పట్టణానికి చెందిన ముసిని అంజన్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యశస్విని కి కుటుంబ సభ్యులు బంధువులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబరాలు

మిర్యాలగూడ , సెప్టెంబర్ 27:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు శనివారం చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఐదో అదనపు జడ్జి జి.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పి.పవన్ కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్, కోశాధికారి గొడ్డాటి సాయికుమార్ యాదవ్, సిహెచ్ పద్మయ్య, కోర్టు సిబ్బంది, పిడిఎం సూపరడెంట్ సుజాత, శంకరమ్మ, వరలక్ష్మి, షర్మిల, ప్రియాంక, వినోద, జానకి, న్యాయవాదులు జంగిలి ఎల్లయ్య, ఒల్లేటి రాము, రాయారపు భాస్కర్, పెద్దమాం కిరణ్, కుమార్ రెడ్డి పాల్గొన్నారు.